Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..



epaper.telanganaveena.com | హైదరాబాద్ | గురువారం 13.06.2024

కేంద్ర హోంశాఖ సహాయమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన బండి

తెలంగాణవీణ,జాతీయం

కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని హోంశాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండానే ఛార్జ్ తీసుకున్నారు.కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఢిల్లీలోని నార్త్ బ్లాక్‌లోని హోంశాఖ కార్యాలయంలో బండి సంజయ్ బాధ్యతలు చేపట్టారు. భద్రతా కారణాల రీత్యా కార్యకర్తల అట్టహాసం, నాయకుల సందడి లేకుండానే ఛార్జ్ తీసుకున్నారు. జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతి విద్యారణ్య భారతి స్వామీజీ సమక్షంలో హోం మంత్రిత్వ శాఖ సహాయ మంత్రిగా బండి సంజయ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలు ఫైళ్లపై సంతకాలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా మార్గదర్శకత్వంలో దేశ భద్రత కోసం పనిచేసేందుకు అహర్నిశలు కృషిచేస్తానని బండి సంజయ్ పేర్కొన్నారుకాగా.. బండి సంజయ్ కుమార్.. 2019లో తొలిసారిగా కరీంనగర్ నుంచి ఎంపీగా గెలిచారు. తరువాత భారతీయ జనతా పార్టీ (BJP) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ వ్యాప్తంగా పార్టీ విస్తరణకు చర్యలు తీసుకున్నారు. 2020 మార్చి 11 నుంచి 2023 జులై 3వ వరకు రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో పార్టీకి సేవలందించారు. ప్రస్తుతం BJP జాతీయ ప్రధాన కార్యదర్శిగా పని చేస్తూ.. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో రెండోసారి ఎంపీగా గెలిచారు. దీంతో కేంద్ర సహాయ మంత్రి పదవి దక్కించుకున్నారు.

తెలంగాణలో పాఠ్యపుస్తకాలను వెనక్కి తీసుకోవాలని విద్యాశాఖ ఆదేశాలు

తెలంగాణవీణ, హైదరాబాద్

* ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు పుస్తకాల పంపిణీ
* ముందుమాట మార్చకుండా ముద్రించిన విద్యాశాఖ
* ముందుమాట లేకుండా ముద్రించడంతో వివాదాస్పదం



తెలంగాణలో పాఠ్యపుస్తకాలను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ గురువారం ఆదేశాలు జారీ చేసింది. బుధవారం పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు అధికారులు పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్స్ పంపిణీ చేశారు. అయితే విద్యాశాఖ వీటిలో ముందుమాట మార్చకుండా ముద్రించింది. ఇది వివాదాస్పదమైంది. దీంతో వాటిని వెనక్కి తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చింది.

సెక్రటేరియట్ కే పరిమితమైన పరిపాలనను ప్రజల మధ్యకు తీసుకెళ్లా.. చంద్రబాబు

తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

తెలుగు జాతిని ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టాలనేది తన లక్ష్యమని ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు. తిరుమల శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచంలో భారత్ నెంబర్ వన్ గా ఉంటే అందులో 30 శాతం మంది తెలుగు వాళ్లు ఉండాలనేది తన ఆకాంక్ష అని చెప్పారు. దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో.. ఇలా అన్ని స్థాయుల్లో అభివృద్ధి పరుగులు అసమానతలు తగ్గించడం వల్ల మాత్రమే సాధ్యమని తాను ముఖ్యమంత్రిగా ఉన్న పరిస్థితులను తన అప్పట్లో సెక్రటేరియట్ కే మధ్యకు తీసుకెళ్లినట్లు పనిచేస్తూ అభివృద్ధివైపు హైదరాబాద్ అభివృద్ధికి కృషి చేసిందని, తాను అభివృద్ధి బాట పట్టిందని ప్రపంచంలో ఉన్న కంపెనీల క్యూ కట్టారని చెప్పారు. అభివృద్ధి ఫలాలను చూసి దీనిని బట్టి మంచి జరిగితే స్పష్టమైందన్నారు. ముఖ్యమో.. ఆ సంపదను ముఖ్యమేనని చంద్రబాబు ఆర్థిక అసమానతలను ఒకతనికి లక్ష కోట్లు.. రూపాయలు వచ్చే పరిస్థితి ప్రజలంతా మెరుగైన సరైన ప్రభుత్వ విధానాల వల్ల మాత్రమే ఇది సాధ్యమని చెప్పారు. భారత దేశంలోని కుటుంబ వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శమని చంద్రబాబు చెప్పారు. అలాంటి కుటుంబ వ్యవస్థను, వారసత్వాన్ని వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ముందుకు తీసుకెళ్లాలని చెప్పారు.తిరుమల వెంకన్న కీర్తిని ప్రపంచమంతటా చాటిచెప్పాలని అన్నారు. ఎందుకంటే ఇప్పుడు ప్రపంచం నలుమూలలా తెలుగువారు ఉన్నారని గుర్తుచేశారు. కలియుగ దైవం వెంకటేశ్వరుడిని దర్శించుకోవాలని ప్రతీ హిందువు కల అని, ఎన్నిసార్లు వచ్చినా మరోసారి స్వామి దర్శనం చేసుకోవాలని భావిస్తారని చెప్పారు. అలాంటి తిరుమల క్షేత్రాన్ని గత పాలకులు అపవిత్రం చేశారని ఆరోపించారు. తిరుమలకు వస్తే వైకుంఠానికి వచ్చిన అనుభూతి కలుగుతుందని చెప్పారు. ఈ పవిత్ర స్థలంలో నారాయణ మంత్రం తప్ప మరేమీ వినిపించకూడదని చంద్రబాబు అన్నారు.గడిచిన ఐదేళ్లలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని, తిరుమలను అధ్వానంగా మార్చేశారని మండిపడ్డారు. పెళ్లిళ్లు, పేరంటాలకు స్వామి వారిని ఊరూరా తిప్పారని, కొండపైకి నాన్ వెజ్ తీసుకొచ్చి అపవిత్రం చేశారని విమర్శించారు. ఈ రోజు నుంచే ఆంధ్రప్రదేశ్ లో ప్రజాపాలన మొదలైందని, తిరుమల నుంచే ప్రక్షాళన ప్రారంభిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు. టీడీపీ 4.0 పాలన ఎలా ఉండబోతోందనేది మీరే చూస్తారంటూ ఏపీ సీఎం చంద్రబాబు చెప్పారు.

ప్రేమ పెళ్లిపై అలహాబాద్ హైకోర్టు సంచలన తీర్పు

తెలంగాణవీణ,జాతీయం

* మేజర్లు తమకు ఇష్టం వచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకోనివ్వకుండా ఎవరూ ఆపలేరన్న హైకోర్టు
* ఓ ప్రేమ పెళ్లి విషయంలో భర్తపై భార్య బంధువులు పెట్టిన కిడ్నాప్ కేసును కొట్టివేసిన ధర్మాసనం
* కుటుంబ సభ్యుల నుంచి భార్యకు రక్షణ కల్పించాలని ఆదేశాలు
* ఆర్టికల్ 21 కింద ప్రాణ రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కులు ఉన్నాయన్న కోర్టు

మేజర్లను తమకు నచ్చిన వ్యక్తిని పెళ్లి చేసుకోనివ్వకుండా, నచ్చిన చోటుకు పోనివ్వకుండా , ఇష్టమైన చోట బతకకుండా ఎవరూ నిరోధించలేరని అలహాబాద్ హైకోర్ట్ స్పష్టం చేసింది. ఈ మేరకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రతి ఒక్కరికీ ప్రాణ రక్షణ, వ్యక్తిగత స్వేచ్ఛను అందిస్తోందని కోర్టు వివరించింది. మేజర్లు అయిన ఓ జంట ఇష్టపూర్వకంగా పెళ్లి చేసుకోగా.. భార్య తరపు బంధువులు భర్తపై పెట్టిన కిడ్నాప్ కేసును హైకోర్ట్ తోసిపుచ్చుతూ సంచలన ఆదేశాలు జారీ చేసింది.భార్య మేనమామ ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేయడమే కాకుండా.. జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ భార్య వాంగ్మూలాన్ని తీసుకున్న తర్వాత కూడా ఆమెను తల్లిదండ్రుల ఇంటికి తిరిగి పంపించడాన్ని అలహాబాద్ హైకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. 21 ఏళ్ల వయసున్న ముస్లిం యువతి ఈ ఏడాది ఏప్రిల్ నెలలో తనకు నచ్చిన వ్యక్తిని ముస్లిం సంప్రదాయాల ప్రకారం వివాహం చేసుకుంది. వీరి పెళ్లికి తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు వివాహ ధ్రువీకరణ సర్టిఫికెట్‌ను కూడా జారీ చేసింది. అయితే భార్య మేనమామ ఐపీసీ సెక్షన్ 363 (కిడ్నాప్) కింద పరుడిపై కిడ్నాప్ కేసు పెట్టాడు. పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయడమే కాకుండా భర్తను అరెస్ట్ చేశారు. అంతేకాదు భార్యను కూడా అరెస్ట్ చేసి ఆమెను మేనమామకు అప్పగించి ఇంటికి పంపించారు.సీఆర్‌పీసీ సెక్షన్ 164 కింద భార్య వాంగ్మూలాన్ని నమోదు చేసేందుకు పోలీసులు ఆమెను మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. అయితే తనకు నచ్చిన వ్యక్తిని ఇష్టపూర్వకంగా పెళ్లి చేసుకున్నానని, తన భర్తను తప్పుడు కేసులో ఇరికించారని ఆమె వాంగ్మూలం ఇచ్చింది. అయినప్పటికీ పోలీసులు ఆమెను తిరిగి తల్లిదండ్రులకు అప్పగించారు.దీంతో భార్యాభర్తలు ఇద్దరూ కలిసి అలహాబాద్ హైకోర్టులో పిటిషన్ వేశారు. సెక్షన్ 164 కింద వాంగ్మూలం ఇచ్చినా తనను ఇంటికి పంపించారని, తనకు ప్రాణహాని ఉందని భార్య పేర్కొంది. మామయ్య తనను చంపేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపింది. ఈ పిటిషన్‌ను పరిశీలించిన జస్టిస్ జేజే మునీర్, జస్టిస్ అరుణ్ కుమార్ సింగ్‌లతో కూడిన బెంచ్ కీలక ఆదేశాలు జారీ చేసింది.వాంగ్మూలాన్ని తీసుకున్న తర్వాత కూడా ఆమెను ఇంటికి పంపిస్తూ మేజిస్ట్రేట్ తీసుకున్న నిర్ణయాన్ని బెంచ్ తప్పుబట్టింది. యువతిని చంపుతానన్న ఆమె మేనమామపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని ఆదేశించింది. అలాగే జంటకు భద్రత కల్పించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసింది. పిటిషనర్ భద్రత, జీవితానికి రక్షణ కల్పించాలని పేర్కొంది.ఈ ఘటనల విషయాల్లో పరువు హత్యలు తెలియని విషయాలు కాదని న్యాయమూర్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నానని భార్య ఫిర్యాదు చేసినా పట్టించుకోని విషయంలో ఉత్తరప్రదేశ్‌లోని సిద్ధార్థ్ నగర్ జిల్లా ఎస్పీ, బంసీ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఇద్దరూ సమానంగా బాధ్యత వహించాల్సి ఉంటుందని కోర్టు స్పష్టం చేసింది. మేనమామపై కేసు నమోదు చేసి మహిళ ప్రాణాలకు రక్షణ కల్పించాలని ఆదేశించింది. ఇక భర్తపై నమోదయిన కిడ్నాప్ కేసును కోర్టు కొట్టివేసింది. ఈ మేరకు జూన్ 7న కోర్టు కీలక తీర్పు ఇచ్చింది

గొర్రెల స్కామ్ లో దర్యాప్తు.. రంగంలోకి ఈడీ..



తెలంగాణవీణ, హైదరాబాద్

* గొర్రెల స్కామ్ లో దర్యాప్తునకు రంగంలోకి ఈడీ
* 700 కోట్ల అవినీతి పై దృష్టి పెట్టిన ఈడీ
* పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్టు ఆధారాలు
* పి ఏం ఎల్ ఏ యాక్ట్ ప్రకారం విచారణ చేయనున్న ఈడీ

గొర్రెల స్కామ్ లో దర్యాప్తునకు ఈడీ రంగంలోకి దిగింది. గొర్రెల స్కామ్ లో జరిగిన 700 కోట్ల అవినీతి పై ఈడీ దృష్టి పెట్టింది. గొర్రెల పంపిణీ పథకంలో పెద్ద మొత్తంలో డబ్బు చేతులు మారినట్టు ఆధారాలు గుర్తించారు. పి.ఏం.ఎల్.ఏ.యాక్ట్.. కింద గొర్రెల స్కామ్ పై విచారణ చేయనున్నారు. గొర్రెల స్కీమ్ కు సంబంధించిన పూర్తి వివరాలు అందివ్వాలని పశు సంవర్ధక శాఖ అధికారులకు ఈడీ లేఖ రాసింది. రాష్ట్ర వ్యాప్తంగా గొర్రెల పంపిణీ పథకం లబ్దిదారుల వివారాలు ఇవ్వాలని ఈడీ కోరింది. గొర్రెల కొనుగోలు కోసం ఏయే జిల్లాల్లో ఏ అధికారుల బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమ అయిందని ప్రశ్నించింది.

జగన్ ఫొటో ఉన్నా కిట్స్ పంపిణీ చేయండి..



తెలంగాణవీణ, ఏపీ బ్యూరో

ఏపీలో నేటి నుంచి పాఠశాలలు ప్రారంభమయ్యాయి. దీంతో విద్యార్థులు భారీ సంఖ్యలో స్కూళ్లకు హాజరవుతున్నారు. కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై ఇప్పటికే అధికారుల నుంచి పాఠశాలలకు ఆదేశాలు అందాయి. ఇందులో భాగంగా విద్యా కానుక కిట్లను ఎప్పటిలాగే విద్యా సంవత్సరం ప్రారంభం రోజే అందజేస్తున్నారు. విద్యా కానుక కిట్లను ఆలస్యం చేయకుండా విద్యార్థులకు త్వరితగతిన పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. స్కూల్ బ్యాగులపై పార్టీ రంగులు ఉన్నప్పటికీ వాటినీ కూడా పంపిణీ చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వం స్కూల్ బ్యాగులను పార్టీ రంగులతో ముద్రించినా వృథా చేయకుండా విద్యార్థులకు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు సీఎం చంద్రబాబు.